

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024



## మన కూటమి అధికారంలోకి వస్తోంది



* పార్టీ కోసం పని చేసిన వారందరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తీసుకుంటాను
* వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు.... రాష్ట్ర అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసమే నిర్ణయాలు తీసుకుంటాను
* ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నేతలతో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు... మన కూటమి అధికారంలోకి వస్తోంది అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి నుంచి మన బలాన్ని సద్వినియోగపరచుకొంటూ కూటమిని గెలుపు దిశగా తీసుకువెళ్ళేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి అన్నారు. వ్యక్తిగతంగా నా గెలుపు గురించి కాదు.. సమష్టి గెలుపు కోసమే తొలి నుంచీ నా వ్యూహం, అడుగులు ఉంటున్నాయని తెలిపారు. ఆదివారం రాత్రి విశాఖపట్నం చేరుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు తొలుత మర్యాదపూర్వకంగా పార్టీ నాయకులు శ్రీ కొణతాల రామకృష్ణ గారి ఇంటికి వెళ్లారు. దాదాపు గంటపాటు వారిద్దరూ పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల్లో అనుసరించే విధానాలపై చర్చించారు. అనంతరం విశాఖపట్నం, అనకాపల్లి నియోజక వర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఉమ్మడి జిల్లా నాయకులతో ముఖాముఖీ భేటీలు నిర్వహించారు. వీర మహిళ విభాగం ప్రాంతీయ సమన్వయకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాయకులతో పలు విషయాలు పంచుకున్నారు. జనసేన కోసం తపించి పని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. 2019 తరవాత పార్టీ బలంగా నిలిచేందుకు దోహదపడ్డ నాయకులకు అండగా ఉంటానని చెప్పారు. ప్రజారాజ్యం సమయంలో ఉన్న ఒక చిన్న పరిచయంతో ఒక నాయకుడికి 2014 తరవాత టీటీడీ సభ్యుడిగా రెండు పర్యాయాలు పదవి ఇప్పించగలిగాను... అప్పటికి ఆయన మన పార్టీలోకి రాలేదని ఉదహరిస్తూ– జనసేన కోసం నిలిచిన ఎవర్నీ విస్మరించేది లేదు అన్నారు. ఇప్పటి ఎన్నికల్లో స్థానాలు మాత్రమే కాకుండా, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వచ్చే అవకాశాలనూ దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో కావచ్చు, పి.ఏ.సి.ఎస్.ల్లో, ఇతర కీలక నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాలు మనకు దక్కుతాయి.. తద్వారా అందరినీ బలోపేతం చేసి ముందుకు వెళ్దామని తెలిపారు. మూడింట ఒక వంతు పదవులు దక్కించుకుందాం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సుస్థిర పాలన అవసరమని, అప్పుడే అభివృద్ధి సాధ్యమనీ.. అలాంటి సుస్థిర పాలన మన కూటమి అందించగలదని ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు స్పష్టంగా చెపుతున్నారని తెలిపారు. ఇటీవల తనను కలిసిన పారిశ్రామికవేత్తలు చెప్పిన విషయాలను పంచుకున్నారు.

* పార్టీ నిధికి రూ.10 కోట్లు అందించనున్న శ్రీ పవన్ కళ్యాణ్

కూటమి నిర్ణయం అనేది ప్రధానంగా రాష్ట్ర ప్రయోజనాలను, సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని చేసిందేనని చెప్పారు. వ్యక్తిగతంగా నా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోను... సమష్టిగా నిలిచే విధంగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తాను అన్నారు. పార్టీ బలోపేతం... పార్టీ పక్షాన ఎన్నికల నిర్వహణ కోసం రూ.10 కోట్లు తన స్వార్జితాన్ని నిధిగా ఇవ్వనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు.

## 1,02,836 మంది వాలంటీర్ల డేటా నమోదు కాలేదు...

## వాళ్ల పేరుతో ఏటా రూ.617 కోట్ల అవినీతి




* గ్రామ, వార్డు సచివాలయాల చట్టంలో ఎక్కడా వాలంటీర్ అనే పేరు ఉండదు
* వాలంటీరు వ్యవస్థకు చట్టబద్ధత కల్పించడంలోనూ జగనన్న మోసం
* వ్యక్తిగత ప్రయోజనం కోసం ప్రైవేటు ఏజెన్సీకి అనుచిత లబ్ధి
* వాలంటీర్ల ద్వారా సేకరించిన ప్రజల వ్యక్తిగత సమాచారం ఎవరి చేతుల్లోకి వెళ్తోంది?
* వాలంటీర్ వ్యవస్థ లోపాలను ప్రశ్నించిన శ్రీ పవన్ కళ్యాణ్ పై కేసులు పెట్టారు
* వాలంటీర్లను జగన్ వంచిస్తున్నారు
* జనసేన – తెలుగుదేశం ప్రభుత్వంలో పక్కదారి పట్టిన సొమ్ములు, దాని వెనుకున్న వ్యక్తులపై విచారణ చేస్తాం
* తెనాలిలో మీడియా సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'ప్రజలకు సులభతరమైన సేవ పేరుతో వాలంటీర్లను భారీగా ఏర్పాటు చేశామని చెబుతున్న వాలంటీర్లలో 1,02,836 మంది వాలంటీర్ల డేటా అసలు నమోదు కాలేదు. వారున్నారా.. లేరా..? అనే దానిపై స్పష్టత లేదు. మరి వారికిస్తున్న గౌరవ వేతనం ఎవరి జేబుల్లోకి వెళ్తోంది..? ప్రతి ఏటా డేటా లేని వాలంటీర్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ.617 కోట్ల గౌరవ వేతనాలు ఎవరు మింగేస్తున్నారు..? అసలు వీరంతా ఎవరు.. ఎక్కడున్నారు..?" అని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రశ్నించారు. ప్రతి ఏటా డేటా నమోదు కాని వాలంటీర్ల కోసం చెల్లిస్తున్న గౌరవ వేతనం మొత్తం రూ.617 కోట్లు... అంటే నెలకు రూ.51 కోట్లు అన్నారు. డేటా లేని వాలంటీర్లకు ఏ పద్ధతిలో గౌరవ వేతనాలు ఇస్తున్నారో, ఎవరికి ఇస్తున్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల పేరుతో జరుగుతున్న భారీ అవినీతిలో ఎవరి పాత్ర ఏమిటో ప్రజల ముందు పెట్టాలన్నారు. తెనాలిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "వాలంటీర్ల డేటా లేని టాప్ 5 జిల్లాల వివరాలు చూస్తే తూర్పుగోదావరి 19,366, గుంటూరు 13,066, కృష్ణా 11,725, చిత్తూరు 11,400, విశాఖపట్నం జిల్లాలో 10,586 మంది వాలంటీర్ల డేటా ఇప్పటికీ కనిపించడం లేదు. అసలు వాలంటీర్లు ఎవరికి రిపోర్టు చేయాలి..? వీరికి సంబంధించిన అధికారి ఎవరు అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలి.

* వాలంటీర్ల వ్యవస్థ లోపాలపై శ్రీ పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు

వాలంటీర్లు, వాలంటీర్ల వ్యవస్థపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడూ తప్పుగా మాట్లాడలేదు. వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా వ్యాఖ్యానించలేదు. వారాహి విజయ యాత్రలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమాచారం, వ్యవస్థ పని తీరుపైన సూటిగా మూడు ప్రశ్నలు సంధించారు. వాలంటీర్ల వ్యవస్థకు అధిపతి ఎవరు.. వీరు ఎవరి ఆధ్వర్యంలో పని చేస్తున్నారు..? వాలంటీర్లు సేకరిస్తున్న ప్రజల వ్యక్తిగత సమాచారం ఎక్కడకు వెళ్తోంది.. ఎవరికి పంపుతున్నారు.. ఎక్కడ భద్రపరుస్తున్నారు..? ప్రజల వద్ద నుంచి సమాచారం సేకరించడానికి వాలంటీర్లకు అధికారం ఎవరిచ్చారు..? అనే ప్రశ్నలకు ఇప్పటి వరకు బదులురాలేదు. వాలంటీర్లను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏదో అన్నట్లు, కించపరిచేలా మాట్లాడినట్లు వైసీపీ అధినాయకుడితో సహా వైసీపీ నాయకులంతా శ్రీ పవన్ కళ్యాణ్ గారి మాటలను వక్రీకరించారు. ప్రభుత్వం వాలంటీర్లను భయపెట్టి, బలవంతంగా, కుట్రపూరితంగా వారి ద్వారా జనసేనానిపై కేసులు నమోదు చేయిస్తే సత్యం మరుగునపడిపోదు. దీనిపై న్యాయపోరాటం చేస్తాం. 2023, జులైలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. జనసేన ఏ విషయం మీద మాట్లాడినా ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకున్న తర్వాత, సమాచారం అంతా వాస్తవం అని తేలిన తర్వాత మాత్రమే మాట్లాడారు. మేం ప్రజల ముందు మాట్లాడే ప్రతి విషయం సత్యం. పూర్తి ఆధారాలతోనే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. వాలంటీర్ల విషయంలోనూ ప్రభుత్వ తీరును మరోసారి ఆధారాలతో మాట్లాడుతున్నాం.

* వాలంటీర్ వ్యవస్థకు చట్టబద్ధత ఉందా..?

సచివాలయాల విషయంలో ప్రభుత్వం 2023 లో తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయాల చట్టంలో వాలంటీర్ల వ్యవస్థకు చట్టపరమైన ఎలాంటి అనుమతి లేదు. ఈ చట్టం మొత్తం మీద వాలంటీర్లకు సంబంధించి ఒక్క పదం కూడా చేర్చలేదు. చట్టం వచ్చిన తర్వాతే సచివాలయ వ్యవస్థపై ఓ ప్రత్యేక శాఖను ఏర్పాటు చేశారు. 2023లో సచివాలయాల చట్టం తీసుకొచ్చి, అది 2019 నుంచి వర్తిస్తుందని అడ్డగోలుగా దానిలోనే సవరణ చేశారు. కనీసం ఈ చట్టంలో ఎక్కడా పేర్కొనబడని వాలంటీర్ల వ్యవస్థకు అసలు చట్టబద్ధత ఎక్కడుంది..? ప్రభుత్వం మొట్టమొదట ఏర్పాటు చేసిన 15004 గ్రామ, వార్డు సచివాలయాల్లో 2,65,380 మంది వాలంటీర్లను ఉపయోగించుకోబోతున్నాం అని

కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024




ప్రకటించింది. 2021లో అక్టోబరు 1వ తేదీన ప్రభుత్వ చెప్పిన లెక్క ప్రకారం 2,47,598 మంది వాలంటీర్లు ఉన్నట్లు చూపించారు. 2023, సెప్టెంబరు 25వ తేదీన మరోసారి ప్రభుత్వం ప్రకటించిన దాని ప్రకారం 2,50,985 మంది వాలంటీర్లు ఉన్నట్లు చెప్పారు. ఇటీవల గుంటూరులో ముఖ్యమంత్రి వాలంటీర్లంతా నా సైన్యం అని చెప్పారు. అక్కడ చెప్పిన లెక్క ప్రకారం 2,55,461 మందికి పెరిగినట్లు చూపారు. ప్రజా ధనం నుంచి ఇంతమందికి గౌరవ వేతనాలు ఇస్తుంటే, వీరిని ఏ రకంగా భర్తీ చేస్తున్నారో, దానికి చట్టం పరిధిలో ఉన్న నిబంధనలు ఏమిటో కూడా ప్రజలకు సమాధానం చెప్పాలి.

*** ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీకి ప్రజాధనం ధారాదత్తం**

అసలు వ్యవస్థలో ఏ అధికారికి సంబంధం లేకుండా హైదరాబాద్ లోని ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ కార్యకలాపాల కోసం వాలంటీర్లు పని చేస్తున్నారు. ప్రత్యేకంగా తీసుకొచ్చిన సచివాలయాల చట్టంలోనూ ప్రస్తావించకుండా, ఏ అధికారికి అజమాయిషీ ఇవ్వకుండా వాలంటీర్ల వ్యవస్థకు రూ.1560 కోట్ల ప్రజాధనం ప్రతి ఏటా వెచ్చిస్తున్నారు. కేవలం వాలంటీర్ల శిక్షణ పేరుతో ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీకి రూ.15 కోట్లను ఇస్తున్నారు. ఈ సంస్థ కార్యకలాపాల మీద జనసేన పార్టీ తరఫున మాట్లాడాం. బడ్జెట్లోనూ వాలంటీర్ల కోసం వెచ్చిస్తున్న సొమ్ముకు ప్రొవిజన్ లేదు. ఏ ఖాతా నుంచి చెల్లిస్తున్నది కూడా చెప్పలేదు. ప్రొఫెషనల్ అండ్ కాంట్రాక్చువల్ సర్వీసెస్ పేరుతో ఈ డబ్బు వెచ్చిస్తున్నామని ప్రభుత్వం చెప్పడం దారుణం. విచ్చలవిడిగా తన ప్రాపకం కోసం నిధులు వెచ్చిస్తూ ప్రజా ఖజానాను జగనన్న ధనాగారంగా మార్చేశారు. సేవా కార్యక్రమాల పేరుతో జరుగుతున్న దోపిడీ చూస్తే ఆశ్చర్యం వేస్తోంది.

*** యువతను నిలువునా మోసం చేశారు**

2019లో వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని వైసీపీ ప్రభుత్వం చెప్పడంతో రాష్ట్రంలోని 7,92,347 మంది యువత ఎన్నో ఆశలతో, ఇంకెన్నో ఆకాంక్షలతో ఉద్యోగాలు అని నమ్మి దరఖాస్తు చేశారు. వీరిలో 21 వేల మంది పీజీ పూర్తి చేసిన వారైతే, లక్షల్లో డిగ్రీ చదివిన వారు ఉన్నారు. ఇంత మంది యువత ఉద్యోగాలు అని నమ్మి దరఖాస్తు చేస్తే, కనీసం వారి భవిష్యత్తు గురించి కూడా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. రూ.5 వేల గౌరవ వేతనం తప్పితే మళ్లీ వేతనం పెంచలేదు. వాలంటీర్ల గురించి జనసేన పార్టీ ఎప్పుడూ దురుద్దేశంతో మాట్లాడలేదు. జగన్ వెనకుండి తన స్వలాభం కోసం వ్యవస్థలను ఉపయోగిస్తున్నాడు తప్పితే మరేం కాదని వాలంటీర్లు గమనించాలి. తన సైన్యంగా చెబుతూ వాలంటీర్లను ఉపయోగించుకుంటున్నాడు తప్పితే మరేం కాదన్నది వాలంటీర్లు గమనించాలి. యువతకు కనీస ఉద్యోగావకాశాలను కల్పించలేక, వారిని నిలువునా మోసం చేస్తున్న జగన్ పన్నాగంపై ఆలోచించాలి. కనీసం వాలంటీర్లు ఇచ్చిన ఉద్యోగాలకు చట్టబద్ధత లేకుండా, ప్రైవేటు ఏజెన్సీకు వాలంటీర్లు అందించే సమాచారాన్ని చేరవేస్తూ వాలంటీర్లను అన్ని రకాలుగా సేవలను వాడుకుంటూ మభ్యపెడుతున్నారు. ఇది వాలంటీర్లను అగౌరవపరిచట్లు కాదా..? వాలంటీర్లు జగన్ ను నమ్మితే, వారిని జగన్ నిలువునా మోసం చేశాడు. కచ్చితంగా జనసేన – తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత డేటా నమోదు కాని వాలంటీర్లకు ఏటా పక్కదారి పడుతున్న రూ.617 కోట్ల ప్రజాధనం విషయంపై విచారణ చేయిస్తాం. ఎవరి జేబుల్లోకి ఈ సొమ్ము వెళ్లిందో బయటపెడతాం. ఎంతో కష్టపడుతూ కేవలం రూ.5 వేల గౌరవ వేతనంతో పని చేస్తున్న వాలంటీర్ల భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇస్తాం'' అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ బేగ్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ బండారు రవికాంత్, జనసేన పార్టీ నాయకులు శ్రీ జాకిర్ హుస్సేన్, దివ్వెల మధుబాబు, శ్రీ పసుపులేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: పిఠాపురం, గొల్లప్రోలు మండలం దుర్గాడగ్రామం నందు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో దుర్గాడ గ్రామంలో పుస్తక పంపిణీ కేంద్రాన్ని జనసేన నాయకులు, సాయిప్రియ సేవాసమితీ వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఈ యొక్క పుస్తక పంపిణీ కేంద్రానికి నెలకు 3000 రూపాయలు ఇచ్చి గౌరవ వేతనంతో పుస్తక నిక్షిప్త కేంద్ర కేర్ టేకరిని నియమించారు. కేంద్ర కేర్ టేకరికి జిల్లా గ్రంథాలయ సంస్థ వారు ఇచ్చే గౌరవవేతనం సరిపోదనే కారణంగా కేంద్ర కేర్ టేకరికి అదనంగా జ్యోతుల శ్రీనివాసు ప్రతి నెల తన సొంత నిధులు రూ:2000/-అక్షరాల రెండువేల రూపాయిలు(సంవత్సరానికి 24000/-అక్షరాల రెండు లక్షల రూపాయిలు) చెల్లిస్తానని హామి ఇచ్చారు. పుస్తక పంపిణీ కేంద్రానికి బిల్డింగ్ సదుపాయం లేకపోవడం వల్లన సాయిప్రియసేవాసమితి ద్వారా జ్యోతుల శ్రీనివాసు భవనంను+ప్రతి నెల కరంటుబిల్లు, త్రాగునీరు, రూపాయలు 2,00,000/- అక్షరాల రెండులక్షల రూపాయిలు విలువ కల్గిన దుర్గాడ పుస్తకాలను పంపిణీ కేంద్రానికి డొనేషన్ గా ఇవ్వడమైనదని. ప్రభుత్వం వారు దుర్గాడ గ్రామంలో ఉప గ్రంథాలయమును ఏర్పాటు చేసినట్లయితే సదరు కార్యాలయానికి కూడా మేము వసతి సౌకర్యం ఇతర అవసరాలకు వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంనందు ఇప్పటికే పుస్తక అరమరలు, ఇతరపుస్తకాలను సాయిప్రియ సేవాసమితి సమకూర్చడం జరిగిందని కావున దుర్గాడ గ్రామప్రజలు, దుర్గాడ పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరయ్యే వారు ఈ గ్రంథాలయం నందు పుస్తకములు చదివి సద్వినియోగపర్చుకోవాల్సిందిగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ పుస్తక పఠన కేంద్ర కేర్ టేకరి ఎం.అనంత లక్ష్మి, రావుల తాతారావు, పంపన బావనర్సి, మేడిబోయిన సత్యనారాయణ, జ్యోతుల వాసు, వడ్లమూరి నాగేశ్వరరావు, కీర్తి చిన్న జ్యోతులు గణపతి, జ్యోతుల శివశంఖర్, బొమ్మిడి సత్యనారాయణ, విప్పర్తి కృపాకర్, విప్పర్తి శ్రీను, విప్పర్తి సాలమన్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.బి కాలనీలో పర్యటించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో సోమవారం 42వ డివిజన్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ మరియు 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష హెచ్.బి కాలనీ 450, 350 ఎస్.ఎఫ్.టి బ్లాక్ లలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పోతిన వెంకట మహేష్ హామీ ఇస్తూ, ప్రజలకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. అనేక రకాల పన్నులు విధిస్తూ, అభివృద్ధి అనేది లేకుండా చేసినటువంటి ఈ ప్రభుత్వాన్ని దించి జనసేన టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తిరుపతి అనూష మాట్లాడుతూ మరొక్కసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గనుక వస్తే మన ఆస్తుల పేపర్లన్నీ కూడా జగన్మోహన్ రెడ్డి తీసుకుని వాటిని తాకట్టు పెట్టుకునే పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు. వైసీపీ వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మకండి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఆయాజ్, దాసి రామ్మోహన్, ఎం.డి ఫయాజ్, ఎస్.కె అల్లా బక్షు, నజీర్, ఆదిత్య రెడ్డి, పసుపులేటి నాగకృష్ణ, మహేశ్వరి, రెడ్డిపల్లి శ్యామ్, శివాజీ ముదిరాజ్, కరిముల్లా, రహిమాన్, కానాల వినోద్ కుమార్, వెంకట్రావు, దాసరి మూర్తి రాజు, తులసి మురళి, తంగా రవి మరియు జనసేన పార్టీ నాయకులు బొమ్ము రాంబాబు, కూరాకుల సురేష్, జెల్లి రమేష్, శనివారపు శివ, పైలా పవన్, బొట్ట సాయి, సుకాశి భాను ప్రకాష్, పులి చేరి రమేష్, సోమి గోవింద్, తోత్తడి భారత్ బంది చోడే శ్రీనివాస్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాప్తాడులో జర్నలిస్టులపై వైసిపి నాయకులు దాడి చేయడం దారుణం: మలిశెట్టి వెంకటరమణ

శతఘ్ని న్యూస్: రాజంపేట, రాప్తాడులో జర్నలిస్టులపై వైసీపీ నాయకులు దాడి చేయడం దారుణమని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ అన్నారు. జర్నలిస్టులు అంటే ఫోర్త్ పిల్లర్స్, ఒక ఛానల్ ని ప్రత్యేకంగా చూడడం ఇతర చానల్స్ ని పక్షపాతంగా చూడడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి పరిపాలన రౌడీల పరిపాలన లాగానే ఉంది, గుండాలు రాజ్యమేలుతున్నట్లున్ది. జర్నలిస్టులపై దాడి చేస్తుంటే పోలీసులు చూస్తూ ఉండడం సిగ్గుచేటు. ఎక్కడో అనంతపురంలో జిల్లాలో మీటింగ్ కి అన్నమయ్య జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులు తరలించడం ఏమిటి, రాజంపేట పరిసర ప్రాంత ప్రజలు వృద్ధులు బాలింతలు రవాణా సౌకర్యం లేక నిన్న తల్లడిల్లిపోయారు. ప్రజల సొమ్ముని స్వార్థం కోసం వాడుకోవడం దారుణం. ఇది ప్రజాస్వామ్యమా వైసీపీ రౌడీ రాజ్యమా అని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, శ్రీనివాసులు, గోపి, చౌడయ్య, వీరయ్య ఆచారి, కిషోర్, చంగల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024




# రేపల్లెలో ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం మరియు జెండా ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: రేపల్లె నియోజకవర్గం పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నూతన జెండా దిమ్మల ఆవిష్కరణలు పట్టణంలో 2,3,4,5 వార్డుల్లో ఘనంగా జరిగాయి. అనంతరం రేపల్లె టౌన్ అంకమ్మ చెట్టు సెంటర్ నుండి జనసేన పార్టీ నూతన కార్యాలయం వరకూ రెండు కిలోమీటర్ల ర్యాలీ జనసందోహంతో అద్భుతంగా సాగింది. ఈ భారీ ర్యాలీలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ లు పాల్గొని అనంతరం జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్షణమే సీసీ రోడ్ పనులు ప్రారంభించాలని జనసేన డిమాండ్



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం మండలం, వంచుల, గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని గూడెం కొత్త వీధి జనసేన మండల నాయకులు ఆరోపించారు. తక్షణమే సీసీ రోడ్ పనులు ప్రారంభించి మాకు న్యాయం చేయాలని, గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన చిట్లు గణేశ్వరరావు



శతఘ్ని న్యూస్: విజయనగరం, గోపాలపురంలో పేదలందరికి ఇళ్ళు అని ఇళ్ల స్థలాలు అర్హులు 29 మందికి ఇంకా ఇవ్వలేదు, కొత్తగా 32 సచివాలయంలో అప్లై చేసిన అప్లికేషన్స్ కి ఆన్లైన్ చేయలేదు. 29 ఇళ్ల స్థలాలు చాలా లోతులో గుమ్ముల్లో లెవెల్ చేసారు. ఇవ్వడానికి మట్టి కప్పకుండ అంతలోతులో ఇస్తే ఒక్కొక్కరికి పునాదులు కట్టడానికి 3 లక్షలు అవుతాయి. గ్రావెల్ వేసి లెవల్ చేసి ఇప్పించాలి అని జేసీని కోరడం జరిగింది. సంవత్సరం నుండి గోపాలపురం భూములు గోపాలపురం వాళ్ళకి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా. అర్బన్ వాళ్ళకి ఇచ్చారు. అయినా మేము ఆలోచించి ఓపికతో మీరు న్యాయం చేస్తారని చూస్తున్నాం. మాకు 10 రోజుల్లో మట్టి వేసి సైట్ క్లియర్ గా ఇవ్వకపోతే మా గోపాలపురంలో అర్బన్ వాళ్ళకి ఇచ్చిన స్థలాల్లో ఇళ్ళుకూడా కట్టుకోకుండా ఆపుతాం సార్. అనగా వెంటనే ఎంఆర్ఓ తో మాట్లాడి మట్టి వేసి ఇళ్ల స్థలాలు మరియు అర్హులకి వెంటనే ఆన్లైన్ చేసి వాళ్ళకి స్థలాలు క్లియర్ చేయాలని జేసీ తెలియజేసారు. ఎంఆర్ఓ మట్టికప్పడానికి మూడు లక్షలు రూపాయలు బిల్ పెట్టి 6నెలలు ఐనా సరే ప్రభుత్వం మంజూరు చేయలేదు. వైస్సార్ పార్టీ కార్యకమలకి కోట్ల రూపాయలు ఖర్చులు పెడుతున్న. పేద ప్రజలకి ఇళ్ల కోసం మూడు లక్షలు లేవా. ఇంతవరకు ఎవరికీ స్థలాలు ఇవ్వలేదు. అందువలన మళ్ళీ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందిస్తామని తెలియజేశారు.

# రిపోర్టర్ పై దాడి చేయడం హేమమైన చర్య: రాటాల రామయ్య




శతఘ్ని న్యూస్: రాజంపేట, సిద్దవటం, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాప్తాడులో సిద్ధం సమావేశంలో ఫొటోలు తీస్తుండగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కృష్ణపై వైకాపా అల్లరిమూకలు దాడి చేశారన్నారు. జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పులి కిషోర్ బాబును సత్కరించిన బొటుకు రమేష్ బాబు



శతఘ్ని న్యూస్: దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో పులి కిషోర్ బాబును దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొటుకు రమేష్ బాబు మరియు దిరిశాల ఏసురెడ్డి సత్కరించడం జరిగింది. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కుతోటి పౌల్ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ మాల మహానాడు యూత్ అధ్యక్షుడిగా పులి కిషోర్ బాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కిషోర్ బాబు ముండ్లమూరు మండల జనసేన పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేస్తున్నాడు. అందుకు గాను ఆదివారం దర్శి జనసేన పార్టీ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొటుకు రమేష్ అలాగే దిరిశాల ఏసురెడ్డి, దర్శి జనసేన నాయకులు గరికిపాటి వెంకట మరియు ముండ్లమూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట రామారావు, దర్శి నియోజకవర్గ ఐటీ కో–ఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మం, దర్శి టౌన్ అధ్యక్షులు చాతి రాసి కొండయ్య, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొని అభినందనలు తెలియజేసారు.

# ఏబిఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణపై భౌతిక దాడి అమానుషం: అంకె ఈశ్వరయ్య



శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ నాయకుల దాడిని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య అన్నారు. రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభకు ఏబీఎన్ తరపున జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ హాజరు కావడం జరిగింది. సిద్ధం బహిరంగ సభను కవర్ చేస్తున్న కృష్ణపై వైసిపి నాయకులు వైసిపి గూండాలు విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉన్న మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులకి పాల్పడడం హేయమైన చర్య. దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ఏబిఎన్ విలేకరిపై దాడి సభ్యసమాజం తలదించుకునే ఘటన




శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం: అనంత జిల్లా ఏబిఎన్ విలేఖరి కృష్ణపై దాడిని నిరసిస్తూ గుంతకల్ పట్టణంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆప్జూష్ ఏ.పి. యు.డబల్ యు.జె ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పాల్గొని వారికి సంఘీభావం తెలిపి, జనసేన పార్టీ తరఫున ఇది ఒక ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా ముఖ్యంగా వైసిపి అల్లరి ముకలు చేసినటువంటి ఈ దాడి సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందని, సిద్ధం సిద్ధం అనే ముఖ్యమంత్రిని, ప్రజలు ఇంటికి పంపించేందుకు “సిద్ధంగా” ఉన్నారని ధ్వజమెత్తారు.

# కడపలో బాబు షూరిటి – భవిష్యత్తుకు గ్యారెంటీ




శతఘ్ని న్యూస్: కడప జిల్లా, కడప నగరంలోని 31వ డివిజన్లో 2వ గాంధీ బొమ్మ రజాఖన్ బాఫ్ మస్జిద్ నుండి బాబు షూరిటి – భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించే కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కో–ఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ టిడిపి పార్టీ నాయకులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి, జనసేన నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024


## వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జనసేనలో భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: విశాఖ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా, జనసేన విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జనసేనలో భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని వెల్లడించారు. త్వరలో విశాఖలో మరిన్ని చేరికలు ఉంటాయని జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ తెలిపారు. సోమవారం ప్రముఖ హోటల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పెద్దలు పవన్ కళ్యాణ్ చేతుల మీదగా, జనసేన విశాఖ నగర అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో అధిక సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ప్రస్తుత కనకమాలక్ష్మి బోర్డ్ మెంబర్ మాజీ కార్పొరేటర్ బుద్దల అనురాధ, మాజీ కార్పొరేటర్ గుల్లిపల్లి ఆనందరావు, మాజీ కౌన్సిలర్ సాలూరు నియోజకవర్గం గుమ్మ నాగార్జున, వైఎస్ఆర్సిపి తూర్పు సీనియర్ నాయకులు బొబ్బిలి రవికుమార్, వైసీపీ విశాఖ నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కర్రి ప్రసాద్, ఆల్ ఇండియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోసూరు శ్రీనివాసరావు, వైసీపీ ఎనిమిదవ వార్డు మాజీ అధ్యక్షులు సుంకర హరిబాబు, 26వ వార్డు మాజీ వైసీపీ అధ్యక్షులు పొట్నూరు సత్యనారాయణ, వైసీపీ విశాఖ నగర జాయింట్ సెక్రెటరీ కండిపిల్లి శ్రీధర్, భీమిలి నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ సీరపు వంశీ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త పిల్లా బాబ్జి పార్టీలో చేరారు.

## జనసేన పార్టీలో చేరిన లంకెల విశ్వేశ్వరరావు




శతఘ్ని న్యూస్: పాడేరు: కొణతాల రామకృష్ణ మాజీ మంత్రివర్యులు ముఖ్య అనుచరుడు లంకెల విశ్వేశ్వరరావు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ చేతులమీదుగా విశాఖపట్నం కొణతాల రామకృష్ణ నివాసంలో కండువావేసి పార్టీలోకి అహ్వానించడం జరిగింది. భవిష్యత్తులో పాడేరు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి భారీగా క్షేత్రస్థాయిలో చేరనున్నట్టు లంకెల విశ్వేశ్వర రావు మీడియా మిత్రులకు తెలిపారు. తనవంతు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అలాగే రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎవరైనను తనదైన రీతిలో గెలుపుకు కృషి చేస్తామని తెలియజేశారు.

## జనసేనానిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీమతి పాలవలస యశస్వి



శతఘ్ని న్యూస్: విశాఖలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జనసేన-తెలుగుదేశం సమన్వయకర్త జేఏసీ కమిటీ సభ్యురాలు విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి పాలవలస యశస్వి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## మౌళిక వసతులపై స్పందనలో గునుకుల కిషోర్ పిర్యాదు



శతఘ్ని న్యూస్: నెల్లూరు, అల్లిపురం టిడ్కో హౌసెస్ వద్ద ఇంకా మౌళిక వసతులు అసంపూర్ణంగానే ఉన్నాయి. వైసిపీ ఎలక్షన్ స్టంట్స్ చేస్తుంది. అల్లిపురం టిడ్కో ఇళ్ళలో నిర్లక్ష్యం వల్ల గత సంవత్సరం ఆగస్టులో ప్రాణాలు కోల్పోయిన బిడ్డే సాక్షి. అక్రమంగా జరుగుతున్న సైదాపురం మైనింగ్ ఆపమంటే అన్ని మైనింగ్ ఎండీఎల్ లో రెన్యువల్ క్యాన్సల్ చేశారు. చిన్న తరహా వ్యాపారస్తులు దీనివల్ల ఇబ్బంది పడుతున్నారు వీటిని గమనించండి అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సోమవారం స్పందనలో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు గత ప్రభుత్వాలు నిర్మించిన వేలాది టిడ్కో ఇళ్లను కనీస వసతులు కల్పించకుండా మరుగున పడవేసి చోద్యం చూస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఉన్నట్టుగా ఉండి పేదల మీద ఏదో ప్రేమ వచ్చినట్లు గత ప్రభుత్వాలు నిర్మించిన టిడ్కో హౌసెస్ పంచుతూ ఎలక్షన్ స్టంట్ లు చేస్తున్నారు. ఇప్పటికీ అక్కడ ఆ మౌళిక వసతుల కల్పన అసంపూర్ణమే. గత సంవత్సరం ఆగస్టులో కరెంట్ మీటర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నేలపై ఉన్న మీటర్ల డోర్ ఓపెన్ చేసి ఉండటంతో ఒక బిడ్డ కరెంట్ షాక్ తో మృతి చెందింది. వారికి ఇంకా ఎక్స్గ్రేషియా ఇవ్వలేదు బాధిత కుటుంబాన్ని ఆదుకోండి. అదేవిధంగా సైదాపురంలో అక్రమంగా మైనింగ్ జరుగుతుందని ప్రజాప్రతినిధుల పోరాటాలతో ఓవరాల్ గా మొత్తం మైనింగ్ వ్యవస్థనే ఇబ్బంది పెడుతూ ఎండియల్ రెన్యువల్స్ క్యాన్సిల్ చేశారు. చిన్న తరహా వ్యాపారస్తులు అనుమతులకు లోబడి చేస్తున్నవారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2 లక్షల రూపాయలు ఇస్తే పెద్ద తరహా మైనింగ్ లారీలను వదిలేస్తున్నారు అంటూ ఫిర్యాదు ఉంది దాన్ని పరిశీలించండి అంటూ అని తెలిపారు. ఇప్పటికే మైనింగ్ అధికారులకు కూడా ఈ విషయం ఫిర్యాదు చేసి ఉన్నాము అని తెలిపారు.

## ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న గునుకుల కిషోర్




శతఘ్ని న్యూస్: నెల్లూరు: భరతమాత ముద్దుబిడ్డ వీర శివాజీ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో గునుకుల కిషోర్ తన టీం పాల్గొనడం జరిగింది.

## మీడియా మిత్రులపై దాడిని ఖండిస్తూ జనసేన నిరసన

శతఘ్ని న్యూస్: నెల్లూరు: జగన్మోహన్ రెడ్డి గారు చొక్కా మడత పెట్టి దేనికి సిద్ధమవుతున్నారో తెలియడం లేదు చొక్కాలు మీకే కాదు మాకు ఉన్నాయి చెడ్డీలు వేసుకొని బిడ్డలకు చెప్పండి మేము చొక్కాలు మడత పెడతామని... మేము సిద్ధంగా ఉన్నాం. మిమ్మల్ని ఇంటికి పంపించేందుకు. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ లోపించింది. వ్యవస్థపై ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ గారి మీద క్రిమినల్ కేసు కట్టడం అమానుషం. ఇలాంటి వై సి పీ రౌడీ మూకల దాడి మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి కనపడదు. ఈ దాడికి కారణమైన ప్రతి ఒక్కరి మీద అటెంప్ట్ టు మర్డర్ కేసులు పెట్టాల్సిందే. ఈ దాడి మీడియా మిత్రులు పైగా జరిగిన దాడి కాదు ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడిగా పరిగణించి మీడియో మిత్రులకు జనసేన పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం.. మీడియా మిత్రులపై దాడి చేసిన వైసీపీ కార్యకర్తల దాష్టికానికి మనం బుద్ధి చెప్పాల్సిందే. ఈ రౌడీ రాజకీయానికి స్వస్తి పలకాల్సిందే ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి శాంతి బద్రతలు కాపాడువాల్సిందిగా ప్రజలందరినీ కోరుకుంటున్నాను.. ప్రతి సంవత్సరం 1500 కోట్ల రూపాయలు వాలంటరీ వ్యవస్థకి వెచ్చిస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వం బడ్జెట్ లో దీని కేటాయింపుల గురించి ప్రస్తావించకపోగా.. 1,02,836 మంది సచివాలయ సిబ్బంది వివరాలు తెలియపరచకపోవడం క్రిమినల్ చర్య అనడంలో తప్పులేదు. సం.నికి 617 కోట్ల రూపాయలు నెలకి 51 కోట్ల రూపాయల దుర్వినియోగం జరుగుతుందనిపిస్తుంది. హైదరాబాద్ కేంద్రంగా ఫీల్డ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్న ఈ సంస్థ ఎవరికి రిపోర్ట్ చేస్తుంది సచివాలయ సిబ్బందికి ఏ పరిధిలోకి రాని సచివాలయం సిబ్బంది చేసిన తప్పులు ఎవరికి బాధ్యులు ఇప్పటికీ వివరం లేదు.. మీడియా మిత్రులకు సరైన న్యాయం జరిగే వరకు కూడా చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతుగా జనసేన నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సిటీ కార్యదర్శి కృష్ణవేణి, వీరమహిళలు రేణుక, హసీనా, నిర్మల, ప్రశాంత్ గౌడ్, వర్షన్, షాజహాన్, మౌనిష్, హేమచంద్ర యాదవ్, కేశవ, మౌనిష్, శ్రీను, బన్నీ, వరకాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు సుధా మాధవ్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 20 ఫిబ్రవరి 2024




# జనసేన విజయ యాత్ర – ఏపి నీడ్స్ పవన్ కళ్యాణ్ 62వ రోజు



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, 62 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడ వీధుల్లో పట్టణ అధ్యక్షుడు తోట గణేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. క్రేన్ ద్వారా బారీ గజమాలతో, పూలవర్షంతో, మంగళ వాయిద్యాలతో పెద్ద ఎత్తున వినుతకి జనసైనికులు స్వాగతం పలికారు. పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారస్తులు చితికి పోతున్నారని, తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, మూడు మూడు మూడు రోజులకు ఏదో ఒక సాకులతో రోడ్లు బ్లాక్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునేలా పూర్తిగా సహకరించిన ఇబ్బందులు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, ప్రమోద్, కవిత, రాజ్యలక్ష్మి, ఐటీ కో–ఆర్డినేటర్ కావలి శివకుమార్, లక్ష్మి, గాయత్రి, సారిక, శారద, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్రశేఖర్, నాయకులు పెద్ద ఎత్తున నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.








## బోయనపల్లెలో పర్యటించిన యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం బోయినపల్లె గ్రామ ప్రజలు, యువత మరియు బిజెపి రాష్ట్ర నాయకులు పునగాని పాపయ్య ఆహ్వానం మేరకు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు బోయనపల్లె గ్రామంలో పర్యటించి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ కూటమికి మద్దతు ఇచ్చి ప్రజాప్రభుత్వాన్ని స్థాపించినప్పుడే రాజంపేట అభివృద్ధి బాటలో సాగుతుందని తెలిపి అందరి ఆశీర్వాదాలు కోరారు. యల్లటూరు శ్రీనివాస రాజుని పాపయ్య, గ్రామ ప్రజలు మరియు చేనేత కార్మికులు సాదరంగా స్వాగతించి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యలను తెలుసుకున్న యల్లటూరు శ్రీనివాస రాజు. ఈ కార్యక్రమంలో హస్తి సుబ్బరాజు, పి.వెంకట రామరాజు, పి.పవన్ యాదవ్, యస్.వెంకటేష్, యమ్.వెంకటసుబ్బయ్య, జి.గంగ రాజు, బి.పురుషోత్తం, సుబ్బరామరాజు, సోమల సాయికుమార్, ఆవుల శివాజి, సి.సాయి మరియు రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, రాజేష్ వర్మ, అబ్బిగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి హేయమైన చర్య: చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, అనంతపురం జిల్లా రాప్తాడులో శనివారం వైసీపీ నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ బి కృష్ణ పై వైకాపా గుండాలు మూకుమ్మడి గా దాడి చేసి హేయమైన చర్య అని పోలవరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిర్రీ బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాలు దళితులు జర్నలిస్టులు పై దాడులు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతుందని వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు రాబోయేది జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరికి బుద్ధి చెబుతామని సందర్భంగా హెచ్చరించారు. జర్నలిస్ట్ బి కృష్ణ పై దాడి చేసిన వైసిపి కొండలను చట్టబద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ప్రగడ సత్యనారాయణకు నివాళులర్పించిన చిర్రి బాలరాజు




శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, కోయ్యలగూడెం మండలం మండల ప్రధాన కార్యదర్శి ప్రగడ రమేష్ తండ్రి ప్రగడ సత్యనారాయణ అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చిర్రి బాలరాజు పొంగుటూరు వెళ్ళి రమేష్ కు మనోధైర్యాన్ని ఇచ్చి. వారితండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మండల ప్రెసిడెంట్ తోట రవి, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు చెప్పులు మధుబాబు, పొంగుటూరు గ్రామ అధ్యక్షులు గేలం భాస్కర్ రావు, జనసైనికులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024










## రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారు: గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ రాజకీయ ప్రక్రియలో ప్రతిపక్ష పార్టీలు మేము ఎన్నికలకు సిద్ధం అని చెప్తారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి సిద్ధం అని సభలు పెడుతున్నారు. ఫ్యాన్ ఇంట్లోనే ఉంటది కానీ ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయిన వాళ్ళు ఎంతో మంది ఉన్నారని, జనసేన పార్టీ సింబల్ మీద మాట్లాడే స్థాయికి ముఖ్యమంత్రి దిగజారిపోయాడని, గ్లాస్ అనేది ఎన్నికల కమిషన్ ఇచ్చిన గుర్తు అని, 99 శాతం హామీలను నెరవేర్చాము అని గొప్పలు చెప్తున్నాడు. బీసీ సోదరులకు 75వేల కోట్లు ఇస్తా అన్నాడు ఇచ్చాడా ? బీసీ కుటుంబంలో ప్రమాదవశాత్తు చనిపోతే వైస్సార్ భీమా క్రింద 5 లక్షలు ఇస్తా అన్నాడు ఇచ్చాడా ? ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేశాడా ? ప్రత్యేక హోదా తెస్తా అన్నాడు సాధించాడా మరి, వైస్సార్ రైతు భరోసా హామీలో ఆత్మహత్య చేసుకున్న రైతుకి 7 లక్షలు భీమా ఇచ్చాడా? మద్యపాన నిషేధం చేస్తా అని చెప్పి మద్యం షాపులు పెట్టి అమ్మిస్తున్నావు. యువతకి ఉద్యోగ హామీ ఇచ్చావు ఇప్పుడు ఉద్యోగాలు లేక చనిపోతున్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారుని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా. మాణిక్యాలరావు, మేకల రామయ్య యాదవ్, శిఖా బాలు, చట్రాల త్రినాథ్, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, మధు లాల్, చింతా శివ, గోపిశెట్టి సాయి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## మార్కపుడి గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి



శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి చందర్లపాడు మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మార్కపుడి గణేష్ అనే జనసైనికుడు అనారోగ్యంతో మరణిస్తే వారి ఇంటికి వెళ్ళి అతని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అనంతరం చందర్లపాడు మండలం జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు పురంశెట్టి నాగేంద్ర తండ్రి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమాదేవితో పాటు జనసైనికులు మరియు వీర మహిళలు కూడా పాల్గొనడం జరిగింది.

## జనసేన-టిడిపి పొత్తుతో వైసీపీలో వణుకు




శతఘ్ని న్యూస్: రాప్తాడు సిద్ధం సభలో విలేకరి దాడిపై జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌతమ్ కుమార్ తీవ్రంగా ఖండించడం జరిగింది. జగన్మోహన్ రెడ్డికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భయం పట్టుకుందని, జనసేన-టిడిపి పొత్తుతో వైసిపి శ్రేణులకు వణుకు మొదలైందని రాప్తాడు సిద్ధం వేదికగా జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేశాయని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ తెలిపారు. సిద్ధం వేదికగా జగన్మోహన్ రెడ్డి చేసిన తీవ్ర వ్యాఖ్యలను ఖండించారు. టీ గ్లాసు ఎక్కడ ఉంచాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు తుప్పు పట్టిన ఫ్యాన్ ని ఎక్కడ ఉంచాలో ప్రజలకు ఇంకా బాగా తెలుసు ఆ విషయం జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలని తెలియజేశారు. నీతి నిజాయితీ గల జనసేన అధినేత గురించి తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. సిద్ధం సభ వేదికగా జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయాన రౌడీ మూకలు మూకుమ్మడిగా విలేకరిపై దాడిని తీవ్రంగా జనసేన పార్టీ తరపున మేము ఖండిస్తున్నాం మొన్నటి రోజున ఉరవకొండ నియోజకవర్గం లో సామాజిక యాత్ర అని కార్యక్రమంలో కూడా విలేకరిపై దాడి జరిగిన విషయం తెలిసిందే రాష్ట్ర వ్యాప్తంగా విలేకరులపై దాడిని కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయవలసిందిగా కోరడమైనది. ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ 99 శాతం హామీలను పూర్తి చేసామని ప్రగల్బాలు పలుకుతున్న జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేసిన హామీలపై శ్వేతపత్రం రిలీజ్ చేసే ధైర్యం ఉందా. 2019 ఎన్నికల్లో మీరు చెప్పిన మేనిఫెస్టోలోనే అంశాలు అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పారు ఇప్పటివరకు దాని ఊసే లేదు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీకున జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామన్నారు ఇప్పటికే నాలుగు జనవరీలు అయిపోయాయి అయినా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా రిలీజ్ చేయలేదు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తు నిది కింద 7వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పారు బడ్జెట్లో వాటి ఊసే లేదని అన్నారు. విడపనకల్ మండల అధ్యక్షులు తలారి గోపాల్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు మానుకోవాలని మీరు 2019లో ఇచ్చిన హామీలను నెరవేర్చలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవ కొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షుడు అచ్చనాల కేశవ, విడపనకల్ మండల అధ్యక్షులు తలారి గోపాల్, కుడెరు మండల అధ్యక్షులు నగేష్, దేవేంద్ర, రాజేష్, రమేష్, మనికుమర్, నరేంద్ర, బోగేస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు జనసేన-టిడిపి అండగా ఉంటుంది: రామదాస్ చౌదరి

శతఘ్ని న్యూస్: మదనపల్లి, అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడిని ఖండిస్తు సోమవారం మదనపల్లిలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జనసేన-టీడీపీ ప్రజా సంఘాల పార్టీలతో కలసి పాత్రికేయులకు మద్దతుగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ ప్రతిపక్షాలు కానీ విపక్షాలు కానీ తలుచుకుంటే మీ సాక్షి విలేకరులు కానీ ఫోటో గ్రాఫర్లు కానీ ఎక్కడైనా అడుగు భయట పెట్టగలరా అని జనసేన పార్టీ తరుపున ప్రశ్నించారు.పత్రికా విలేకరులకు మీడియా మిత్రులకు స్వేచ్ఛ ఉంది వారికీ నిజాలు బయటకు తీసే హక్కు వారికీ ఉందని ఒక వేల మా పైన వ్యతిరేకంగా పత్రికా విలేకరులు రాసిన వారిని మా అన్నదమ్ములుగా మిత్రులుగా చూస్తామని పత్రిక విలేకరులపై ఎవరైనా చెయ్యి వేస్తే వారిని కాపాడుకొంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ,ఉపాధ్యక్షులు చంద్రశేఖర, రామసముద్రం మండలం ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి, పట్టణ సెక్రటరీ పద్మావతి,పట్టణ సెక్రటరీ నాగవేణి, నిమ్మనపల్లి సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, రాజారెడ్డి, లవన్న, రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర, రూరల్ ప్రధాన పట్టణ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, ప్రధాన కార్యదర్శి గండికోటి లోకేష్,షేక్ ఫాజిల్, జనరల్ సెక్రటరీ జనార్దన్, పట్టణ ప్రధాన కార్యదర్శి జవిలి మోహన్ కృష్ణ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## తోట నానాజీ కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చిన తిమ్మాపురం జనసేన

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, ఇటీవల తిమ్మాపురం గ్రామానికి చెందిన తోట నానాజీ అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైనారు, వారి కుటుంబానికి శానాపతి బాబురావు మాష్టారు ఆధ్వర్యంలో జనసేన చేయూత కార్యక్రమం ద్వారా రూపాయలు 25,000/- ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం తిమ్మాపురం జనసేన పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల గణేష్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగలపూడి నానాజీ, పేరెడ్డి శ్రీనివాస్, శ్రీ విద్యా శ్రీనివాస్, గుర్రం ధన, పిల్లి నాగేష్, యర్రా మాధవ, శానాపతి లోవరాజు, శానాపతి రామ్ కుమార్, టేకు చందు, పవన్, శానాపతి శ్రీను పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024


## జనసైనికునికి 55000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెంలో నివసిస్తున్న జనసైనికుడు చంద్రశేఖర్ కి ప్రమాదవశాత్తూ కాలు విరిగిపోవడంతో స్థానిక జనసేన శ్రేణుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ మరియు జనసేన నాయకులు, వీరమహిళలు ఆపరేషన్ నిమిత్తం యాభై ఐదు వేల రూపాయలు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అంటే కుల మత భేదాలు లేకుండా ఉండే పార్టీ అని, జనసేన కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏ ప్రమాదం జరిగినా మేమందరం ముందు ఉంటామని, చంద్రశేఖర్ కి ఆరోగ్యరీత్యా అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు పాల్గొన్నారు.

## ఎవరిని ఉద్ధరించడానికి జగన్ రెడ్డి సిద్ధం సభలు..!

శతఘ్ని న్యూస్: అనంతపురం, సోమవారం నాడు జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 31వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 10వ డివిజన్ రాజమ్మ కాలనీలో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమయ్యి సమస్యలను తెలుసు కొని.ఈ విధంగా మాట్లాడారు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని జగన్ రెడ్డి సిద్ధం సభలను నిర్వహించడం వల్ల రాష్ట్ర ప్రజానీకానికి ఒరిగింది ఏమి లేదని ఉమ్మడి అనంతపురం జిల్లాకు సీఎం హోదాలో అనేక సార్లు వచ్చిన జిల్లాకు అనేక హామీలను ఇచ్చి తిరిగి అధికారం ముగుస్తున్న వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం అధికార దాహంతో ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను అష్టకష్టాలకు గురిచేస్తూ సిద్ధం సభలు నిర్వహిస్తున్నాడని మరోవైపు చూస్తే రాష్ట్రంలో రైతన్నల ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయని, నిరుద్యోగం, పేదరికం వైకాపా కాలంలో ఏటికేడు పెరుగుతుందని మద్యపాన నిషేధ హామీని తుంగలో తొక్కి మహిళల మంగళ సూత్రాలు జగన్ రెడ్డి తెంచాడని ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని వీరంతా జగన్ రెడ్డిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని, జగన్ రెడ్డికి జైలు జీవితం అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని, అదేవిధంగా ఆదివారం సిద్ధం సభలో ఆ సభను కవరేజ్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి దినపత్రిక జిల్లా ఫోటో గ్రాఫర్ కృష్ణ పై వైకాపా రౌడీ మూకల విచక్షణా రహితంగా కొట్టి గాయపరిచారని వీరందరినీ జగన్ రెడ్డి చొక్కాలు మడతపెట్టి అనేపదాలు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టివి5 అనే పదాలను పదే పదే వాడుతూ పరోక్షంగా ఉసి గొల్పుతున్నాడని ఈ విధానం రాష్ట్ర పత్రికా స్వేచ్ఛా స్వాతంత్రాలకు విఘాతం కలిగిస్తుందని. రాయలసీమ ద్రోహి జగన్ అని వైకాపా పాలన కాలంలో ఏ ఒక్క తాగు,సాగునీటి ప్రాజెక్టు పూర్తి కాలేదని ఇంకా వేసవికాలం మొదలవ్వకనే రాయలసీమ నీటి ఎద్దడితో అల్లాడుతుందని ఈ సారి జగన్ కు బుద్ధి చెప్పాడానికి రాయలసీమ ప్రజలు సైతం సిద్ధంగా ఉన్నారని, కచ్చితంగా రాష్ట్రంలో వచ్చేది జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే అని సంక్షేమం అభివృద్ధి సమపాలనలో జరిగి రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## జనసేన ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: బ్రహ్మసముద్రం మండలం, బ్రహ్మసముద్రం పంచాయితీలో బూత్ నెంబర్ 26, 27, 29 వార్డుల్లో కొత్తగా, మొదటిసారిగా నమోదు అయిన ఓటర్లకు, ఓటు హక్కు కలిగిన యువతకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-టిడిపి రెండు పార్టీల పొత్తు ఆవశ్యకత గురించి, రెండు పార్టీల మేనిఫెస్టో అంశాల గురించి, విలువైన ఓటు హక్కు వినియోగం గురించి యువతకు తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన-టిడిపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్ బాల్యం రాజేష్ సూచనలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మీడియాతో పెట్టుకుంటే మీ గొయ్యి మీరే తొవ్వుకున్నట్లే

శతఘ్ని న్యూస్: తిరుపతి సిటీ, రాప్తాడు సీఎం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. సోమవారం తిరుపతిలో గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసనలో తిరుపతి కెమెరామెన్ అసోసియేషన్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రముఖ నేతలు పాల్గొని ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఈ దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దౌర్జన్యాలకు, దాష్టికాలకు పాల్పడుతున్న వ్యక్తులకు, సొంత పార్టీ నేతలకు పెద్దపీట వేసి మీడియాపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారికి సహకరిస్తున్నట్లుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని, ఇలాంటి చర్యలను తక్షణమే మార్చుకోవాలని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి జగన్ మాట్లాడుతున్న సభలో విచ్చలవిడిగా ఫోటోగ్రాఫర్ పై దాడికి వైసిపి కార్యకర్తలు పాల్పడితే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అధికార పార్టీ అండతోనే వైసిపి లోని కొందరు రౌడీ మూకలు మీడియాపై దాడులు చేస్తూ, రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో పెట్టుకుంటే మీ గొయ్యి మీరే తొవ్వు కున్నట్లని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల ప్రముఖ నేతలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విలేకరుల ధర్నాకి సంఘీభావం తెలిపిన మదనపల్లి జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మదనపల్లె, విలేకరులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ఆదివారం రాప్తాడులో ఆంధ్రజ్యోతి విలేకరిపై జరిగిన దాడిని ఖండిస్తూ మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి విలేకరుల ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపిన మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, జనసేన రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యురాలు శ్రీమతి దారం అనిత మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఆయన జగదీష్ బాబు మదనపల్లి జనసేన నాయకులు కుప్పల శంకర, కోటకొండ చంద్రశేఖర్, ధరణి, గణేష్ తొక్కళ్ళ శివ, యాసిన్, శ్రీనాథ్, సత్య, సంతోష్, వినయ్, రెడ్డి తదితరులు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికార పార్టీ నాయకులు: దేశెట్టి అనంత నాయుడు



శతఘ్ని న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ అధికార ప్రతినిధి దేశెట్టి అనంత నాయుడు మాట్లాడుతూ కృష్ణానది పరివాహ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తూ నియోజకవర్గాన్ని నిలువు దోపిడీ చేస్తున్నారు నాలుగు ఐదు అడుగుల తోవాల్సిన కృష్ణా నదిలో 40 50 అడుగులు తోముతూ భూగర్భ జలాలు ఇంకిపోయే విధంగా ఇసుక మాఫియా చేస్తున్నారు 20-25 టన్నులు నింపాల్సిన లారీలకు 45-55 టన్నులు ఇసుకను నింపుతూ అధికలోడుతో రోడ్లు మీద దర్జాగా వెళ్తుంటే అధికారులు పట్టీ పట్టనట్టు చూస్తూ ఉంటున్నారు. ఒకపక్క న్యాయశాస్త్రం తీర్పు ఇచ్చినా కూడా నాయకులు అధికారులు పట్టించుకునే పాపాన కూడా పోవటం లేదు ఈ ప్రాంతంలో ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక దొరకని పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు. ఈ ప్రాంతం నుంచి ఇసుక తీసుకెళ్లి వేరే ప్రాంతంలో స్టాక్ యార్డ్ గా తయారు చేసుకొని అధిక డబ్బులకి అమ్ముకుంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శూన్యం చేస్తూ నియోజకవర్గాన్ని నిలువు దోపిడీ చేస్తున్న వాళ్లకు సరైన గుణపాఠం నియోజకవర్గం ప్రజలు చెప్పాలని రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే ఇంతకంటే దారుణంగా నియోజకవర్గ పరిస్థితి ఉంటుందని నియోజకవర్గ ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024




## శ్రీకృష్ణపట్నం గ్రామంలో జనం కోసం జనసేన మహాపాదయాత్ర



**శ్రీకృష్ణపట్నం గ్రామంలో రెపరెపలాడిన జనసేన జెండా**

**భారీగా తరలివచ్చిన జనసేన తెలుగుదేశం పార్టీ శ్రేణులు**

**పాదయాత్రలో బత్తుల కుటుంబానికి బ్రహ్మరధం పట్టిన ప్రజానీకం**

**శ్రీకృష్ణపట్నం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.**

శతఘ్ని న్యూస్: రాజానగరం మండలం, శ్రీకృష్ణపట్నం గ్రామంలో సోమవారం జనం కోసం జనసేన మహాపాదయాత్రలో భాగంగా జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కో–ఆర్డినేటర్, నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, వారి కుమార్తెలు వీరమహిళా సాధికార కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల ప్రత్యూష దేవి, వందనాంబిక వినాయక స్వామి వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుండి పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు. ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి బత్తుల బలరామకృష్ణ గారిని గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలియజేస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ్ అందజేసారు. అనంతరం శ్రీకృష్ణపట్నం గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జనసేన తెలుగుదేశం నాయకులతో కలిసి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బత్తుల బలరామకృష్ణ “జెండా ఆవిష్కరణ” చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనశ్రేణులు, వీరమహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.





## శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయస్వామి వారి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రాప్తాడు వైసిపి సిద్ధం బహిరంగ సభ పూర్తిగా విఫలం




శతఘ్ని న్యూస్: అనంతపురం: రాప్తాడు సిద్ధం వైసిపి బహిరంగ సభ పూర్తిగా విఫలమైందని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఎద్దేవా చేసారు. సోమవారం జయరాం రెడ్డి మీడియా ముఖంగా మాట్లాడుతూ ఈ సభ ద్వారా జగన్మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లా రాయలసీమ ద్రోహి, అని రాయలసీమ రైతులకు స్పష్టంగా అర్థమైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో రాయలసీమ రైతులకు హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్తించలేదు. రోజు ఎక్కడో ఒకచోట రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి కనీసం రైతాంగానికి నేనున్నాని భరోసా ఇచ్చిన పాపాన కూడా పోలేదు? సభా వేదిక పైన జగన్మోహన్ రెడ్డి గారు నేను 98% మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్తించాను అంటున్నారు? పచ్చి అబద్ధం కనీసం 30% కూడా హామీలు నెరవర్తించలేదు. రాయలసీమ 54 నియోజకవర్గాల నుంచి కాకుండా ఇతర నియోజకవర్గాలు నుండి బలవంతంగా వైసిపి కార్యకర్తలని ఆశా వర్కర్లని, ఉపాధి హామీ లబ్ధిదారులని, వాలంటరీలను, రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు తరలించి భారీగా పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చినారు అని అబూత కల్పన కల్పించాలని చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. ప్రజలు స్వచ్ఛందంగా తరలిరారని తెలిసి మందు, బీరు, బిర్యాని, డబ్బులు ఇచ్చి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ సభను విజయవంతం చేయాలని చూసినప్పటికీ కనీసం, ప్రజలు 10% కూడా స్వచ్ఛందంగా తరలి రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు అధికారుల చేత ఒత్తిడి తెచ్చి వైసిపి సిద్ధం సభ కోసం తరలించడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు.

అభం శుభం తెలియని వైసిపి కార్యకర్తలని రెచ్చగొడుతూ.. ప్రతిపక్ష నాయకుల కటౌట్లు పెట్టి ఆ కటౌట్లు పైన దాడి చేయిస్తూ #పైశాచిక ఆనందం పొందుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు, తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తల్ని ఉన్మాదులుగా తయారు చేస్తూ వచ్చే ఎన్నికల్లో ఏదో విధంగా దాడులు చేసైనా సరే గెలవాలని దురుద్దేశంతో జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్న ప్రవర్తన తీరుని ఖండిస్తున్నాం.

## జనసేనపై విమర్శలు చేస్తే సహించేది లేదు!



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ప్రతిపక్ష పార్టీల సభలకు వచ్చే ప్రజలపై అనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజీ హితవు పలికారు. సోమవారం మల్లెల రాజేష్‌నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాప్తాడులో జరిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సభ చూసిన తర్వాత జనసేన, టీడీపీ ఓటమీ ముందే ఖారారైందని, ప్రతిపక్షాలకు చెందిన సభలకు ప్రలోభాలకు గురి చేసి తీసుకువస్తున్నారని మాట్లాడం జరిగింది. ఈ విషయంపై బాలాజీ ఒక ప్రకటన చేస్తూ మల్లెల రాజేష్‌నాయుడు మాటలు వింటుంటే గురిగింజ సామెత గుర్తుకు వస్తుందని, తాము బహిరంగ సభలకు జనాన్ని తరలించటానికి పడ్డ బాధలు మరిచి ఎదుటి పార్టీలపై విమర్శలు చేయడం ఆయనకే చెల్లించదన్నారు. వైఎస్సార్ సీపీ సభలకు జనం వస్తే అభిమానంతో వచ్చినట్లా.. ప్రతి పక్ష పార్టీలకు ప్రజలు వస్తే అది తరలింపు అవుతుందా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ రాక్షస పాలన నుంచి ఎప్పుడు విముక్తి పొందుదామా..? ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదామా అన్న కసితో ఉన్నారని, వారిలో చెలరేగిన అంశాంతి, అందోళనలు, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ప్రతిపక్ష పార్టీల సభల విజయానికి కారణమౌతున్నాయన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు వస్తున్న ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసే రాష్ట్రంలో ఆయన పర్యటనలకు సైతం అనుమతులు నిరాకరిస్తున్నారని వెల్లడించారు. టీడీపీ సభలకు సైతం అనుమతులు నిరాకరిస్తూ, సభ వేదికకు భూమి ఇచ్చిన రైతులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసన్నారు.

వాపును బలుపు అనుకుంటే పొరపాటు అని మల్లెల రాజేష్‌నాయుడుకు హితవు పలికారు. సభ విజయవంతం చేయటానికి మందు, బిర్యాని, డబ్బులు పంపిణీ చేశారని, వివిద విభాగాల్ల పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అశా, అంగన్‌వాడీ ఇలా ప్రతి ఒక్కరిని సభకు రాకపోతే ఉద్యోగాలు పోతాయని, ప్రజలకు పథకాలు దూరం చేస్తామని బెదిరించి సభకు తరలించారని ఆరోపించారు. చిలకలూరిపేటలో జరిగినటువంటి బస్సు యాత్ర గాని, మొన్న నరసరావుపేట పార్లమెంటు బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ యాదవ్ కు స్వాగతం పలకడానికి చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పడిన అగసాట్లు పార్టీలో ఏ చిన్న లీడర్‌ను అడిగినా చెబుతారన్నారు. ఈ కార్యక్రమాలకు జనాన్ని తరలించడానికి అన్ని గ్రామాలలో పనికి వెళ్లే కూలి వారిని డబ్బులు ఇచ్చి ఆటోల్లో తరలించారని, మున్సిపాలిటీలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందిని, వాలంటీర్స్ ని, వైన్ షాపుల్లో పనిచేసే సిబ్బందిని, రేషన్ డీలర్స్ ని బతిమిలాడుకొని డబ్బులు ఇచ్చి చిలకలూరిపేటలో ఉన్న ట్రావెల్స్ కార్లు ఇక్కడవే కాకుండా బయట నుంచి విజయవాడ గుంటూరు నుంచి కూడా డబ్బులు ఇచ్చి కార్లు పెట్టరైన వైనం మల్లెల రాజేష్ నాయుడు ది కాదా ప్రశ్నించారు. ఇవన్నీ మర్చిపోయి స్వచ్ఛందంగా జనసేన పార్టీ బహిరంగ సభలకు వచ్చే జనాన్ని చూసి ఓర్వలేక జనసేన పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024





## కాకినాడ సిటి జనసేన ఆధ్వర్యంలో యుద్ధానికి మేము సిద్ధం



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో స్థానిక 28వ డివిజన్ తిలక్ వీధి నందు ప్రతి సంవత్సరం పెంచే ఇంటి పన్నుల విధానాన్ని వ్యతిరేకించే యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం పాటిస్తూ పాల చేయాలనీ, ప్రజలు ప్రభుత్వాలని ఎన్నుకునేది అభివృద్ధి చేయడానికి తద్వారా వచ్చే ఫలాలను క్రమ పద్ధతిలో పొందడానికన్నారు. అంతే కానీ ఇలా ప్రతి సంవత్సరం ఇంటి పన్నులు దారుణంగా పెంచేస్తూ ఇల్లు ఎందుకు కట్టుకున్నామురా దేవుడా అని గుండెలు బాదుకోడానికి కాదనీ, అయినా ఈవ్యాపార ధోరణి ఏంటో ఈ వై.సి.పి ప్రభుత్వానికి అని అంటూ అసలు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పాలన అంటే తెలుసా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఆస్థిపన్ను పైన ప్రజలను చైతన్యపరుస్తూ పాంప్లెట్స్ ను ఇంటి ఇంటికీ ఇస్తూ ప్రచారం సాగించారు. ప్రజలు చాలు ఈ వై.సి.పి పాలన వీళ్ళను ఇంటికి పంపేందుకు మేము సిద్ధం అని అంటున్నారనీ, త్వరలో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వంలో మెరుగైన పాలన పొందవచ్చని ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను, సుంకర రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, పాలిక శివ, చీకట్ల వాసు, వాసిరెడ్డి సుబ్బారావు, నగేష్, సతీష్ కుమార్ సమీర్, బండి సుజాత, బట్టు లీల, సోనీ ఫ్లోరెన్స్, దీప్తి, హైమావతి, సత్యవతి, రమ్య, మరియా, రత్నం, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు




శతఘ్ని న్యూస్: గుంటూరు: వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం ముప్పేఏళ్లు వెనక్కిపోయిందని, ప్రజలు పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 54వ డివిజన్ అధ్యక్షుడు యజ్జు రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్, కళాకారుల కాలనీల్లో పర్యటించారు. పెద్దఎత్తున మహిళలు నేరేళ్ళ సురేష్ కు అడుగడుగునా హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రచ్చబండ ఏర్పాటు చేసి ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు నెలకొన్నాయన్నారు. సంక్షేమ పథకాలతో ఇచ్చేది పది రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేసేది వంద రూపాయలన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. కరెంట్ బిల్ వస్తుందంటే చాలు ప్రజల గుండె గుబేల్ అంటుందని ధ్వజమెత్తారు. ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని దుయ్యబట్టారు. ప్రజలు వైకాపా పాలన నుంచి విముక్తిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన పాలన కోసం జనసేన టిడీపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను నేరేళ్ళ సురేష్ కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, బిట్రగుంట మల్లికా, వీరిశెట్టి సుబ్బారావు, త్రిపుర, ఉపాధ్యక్షులు భారీగా చంద్రశేఖర్, శ్రీనివాసరావు, చౌక్కా అనసూయ, జగ్గా శేషగిరి, రాజనాల నాగలక్ష్మి, కోయిలగుంట భవాని ఈశ్వర్, గంటా సాయి కృష్ణ, టిడిపి వార్డు ప్రెసిడెంట్ ఆనంద్, కార్పొరేటర్ అభ్యర్థి చిట్టెం సింధు, వీరమహిళలు, జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పరకాల కాళికాంబ సంస్మరణసభలో పాల్గొన్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు



శతఘ్ని న్యూస్: నరసాపురం: అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం వారి నిర్వహణలో ఇటీవలే స్వర్గస్తులైన నరసాపురం మాజీ శాసన సభ్యురాలు పరకాల కాళికాంబ సంస్మరణ సభలో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళికాంబ గారితో నాయుడు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కొవ్వలి ఫాలోవర్స్.

## నారాయణపురంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం: బలిజిపేట మండలం, నారాయణపురం గ్రామంలో ఆ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ మరియు పార్టీలో చేరికలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, బొబ్బిలి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీ నాయన, చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, జనసేన మరియు టిడిపి మండల అధ్యక్షులు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది. వైసిపి పార్టీ నుంచి పైల ప్రసాద్ రావు గారు మరియు మరో 30 కుటుంబాల సభ్యులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శులు గంటేడ స్వామి నాయుడు, చిట్లి గణేష్, మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, ఆగూరు మణి, సంచాన గంగాధర్, రఘు మండల అప్పలనాయుడు, కోట్ల పకీర్ నాయుడు, జనార్ధన్ నాయుడు, కోట్ల శివ, గుంట్రెడ్డి గౌరీ శంకర్, సాలీల రవీంద్ర, ప్రగడ కళ్యాణ్, పాలూరు వెంకటేష్, పరుచూరి రమణ, పోతల శివశంకర్, బొండాడ గణేష్, మామిడి సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

